
## రాష్ట్ర మంత్రులకు అభినందనలు తెలిపిన కన్నబాబు

**ఆత్మకూరు, జూన్23, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన ఆర్అండ్‌బి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డిని, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి , ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్‌నాయకులు గూటూరు మురళీకన్నబాబు శాలువాలు, పూలబొకేలతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.




శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## చంద్రప్రభవాహనంపైన ఆత్మారామస్వామి వారు



**సంగం జూన్ 23 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో శ్రీ సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు చంద్రప్రభ వాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. స్వామి వారిని భక్తులు గ్రామోత్సవంలో దర్శించుకొని తరించారు. ఉభయకర్తలుగా కీర్తి శేషులు గుండ్రా రఘురామిరెడ్డి, పెనుబల్లి శివప్రసాద్‌రెడ్డి వ్యవహారించారు.







## జర్నలిస్టులపై దౌర్జన్యానికి దిగినవారిపైన చర్య తీసుకోండి

**బుచ్చి జూన్ 23 ప్రభాతవార్త :** రామచంద్రాపురం వద్ద అక్రమంగా మట్టి తరలిస్తు జర్నలిస్టులపైన దౌర్జన్యానికి దిగిన వారు వైసిపికి చెందిన వారైనా పోలీసులు చర్య తీసుకోవాలని కోవూరు నియోజకర్గం మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ నుండి ప్రభాతవార్తతో మాట్లాడారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపైన కేసు నమోదు చేయాలని అన్నారు. జర్నలిస్టులపైన దౌర్జన్యం చేయడం మంచి కాదని దానిని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రిని అభినందించిన పెళ్లకూరు



కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త : రాష్ట్ర సెర్ప్ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ఆదివారం కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను మంత్రితో చర్చించారు. అనంతరం ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యే జి. శంకర్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్



**నెల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలోని జయభారత్ హాస్పిటల్‌లో డయేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్న ఆరుగురువి ద్యార్ధులను జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ పరామర్శించారు. తిరుపతి జిల్లా గూడూరు సమీ పంలోని చెన్నూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లోని పది మంది విద్యార్ధులకు డయేరియా లక్షణాలు కనిపించడంతో నలుగురు విద్యార్ధులను గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు, ఆరుగురు విద్యార్ధులను నెల్లూరులోని జయభారత్ హాస్పిటల్ తీసుకొచ్చి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఆదివారం ఉదయం జయ భారత్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ హరి నారాయణన్ స్వయంగా పరిశీలించి వైద్యాధికారులను అడిగి తెలుసుకు న్నారు. చిన్నారులందరూ ఆరోగ్యంగా ఉన్నారని, అన్ని పరీక్షల రిపోర్టులు బాగున్నాయని కలెక్టర్‌కు వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి మందారాణి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అవసరమైన అన్ని వైద్య చికిత్సలు అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, చిన్నారులందరూ పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి బేబీ రాణి, వైద్యులు డాక్టర్ సివి సుబ్రమణ్యం, డాక్టర్ వెన్నెల, డిప్యూటీ మేనేజర్ మనోహర్ తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కోశాధికారిగా వేమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త వైద్యం** తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ కోశాధికారిగా(ట్రెజరర్) నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి లోని ఎన్‌టీఆర్ భవన్ లో శనివారం పార్లమెంటరీ పార్టీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ కోశాధికారిగా శ్రీ వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డిని చంద్రబాబు నాయుడు నియమించా రు. ఈ సందర్భంగా ఎంపీగా జిల్లాకు నిధులు తీసు కురావడంతో పాటు పార్లమెంట్‌లో టిడిపి పార్ల మెంటరీ పార్టీ ట్రెజరర్‌గా నియమించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేను బడికి పోతా కార్యక్రమం



**పొదలకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** మండల విద్యాశాఖ అధికారి రేణుక ఆధ్వర్యంలో తాడేరు లోని కాకాని శేషమ్మ ఉన్నత పాఠశాలలో నేను బడికి పోతా కార్యక్రమం పురస్కరించుకుని విద్యార్ధులు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారిణి రేణుక పాల్గొని బడి ఈడు పిల్లలుఅందరూ బడిలో ఉండాలనితెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఇతరఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి కాం ప్లెక్స్ పరిధి లోని తోడేరు, శాంతినగర్, రత్నగిరి, ప్రాథమిక పాఠశాలలనుసం దర్శించి మధ్యాహ్నభోజ నంను పరిశీలించడంతో పాటు విద్యార్ధులుఅభ్య స నాసామర్థ్యాలను పరిశీలిం చారు.

## వైఎస్ఆర్ విగ్రహం మరమ్మత్తులకు ఏర్పాట్లు



**బుచ్చి జూన్ 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బస్టాండ్ సెంటర్‌లో వున్న వైఎస్ఆర్ విగ్రహం మరమ్మత్తులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైసిపి నాయకులు పిడుగుమధు తెలిపారు.ఆదివారం వారు విగ్రహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల కొంతమంది వైఎస్ఆర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేయడంతో అవి మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

## కురుగొండ్ల గెలుపుతో గ్రామ దేవతకు మొక్కులు తీర్చుకున్న అభిమానులు



**కలువాయి జూన్ 23 ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకర్గం శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గ్రామ దేవత శ్రీకలువాయమమ్మ తల్లికి ఆదివారం వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి ఆద్వర్యంలో మొక్కలు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు.కిషోర్‌రెడ్డి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకొని కురుగోండ్ల పేరున పూజలు నిర్వహించారు.మూడో సారి రామృష్ణా ఎమ్మెల్యే కావడంతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడం జరిగిందని. అదే విధంగా ఎమ్మెల్యే ఆద్వర్యంలో మండలంలో మరింత అభివృద్ధి జరగాలని ఈ సందర్బంగా ఆయన ఆకాంక్షించారు.

## బామ కార్యదర్శి లేబాకుల సుధాకర్‌రెడ్డి అస్తమయం



**కావలి జూన్ 23 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి, బామ కార్యదర్శి లేబాకుల సుధాకర్‌రెడ్డి (70) ఆదివారం తన స్వగృహంలో గుండెపోటుతో మృతిచెందడం జరిగింది. ఈయన ఎస్పి బాలసుబ్రహ్మణ్యం పేరిట బాల సుబ్రహ్మణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమి (బామ) సంస్థకు కార్యదర్శిగా ఎనలేని సేవలు చేయడం జరిగింది. బామ సంస్థ ద్వారా ఎంతో మంది సంగీత నేపథ్య గాయకులను పరిచయం చేసి వారి ఉన్నతికి ఎన్నో అవకాశాలు కల్పించడం జరిగింది. కావలి పట్టణానికి పలుమార్లు ఎస్పి బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందాన్ని ఆహ్వానించి "పాడుతా తీయగా" వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దశాబ్దకాలానికి పైగా కావలి పురజనులకు సుమధుర సంగీతామృతాన్ని పంచిన వ్యక్తి లేబాకుల సుధాకర్‌రెడ్డి. కళలు, కథానికలను, సినీ, సంగీత సాహిత్య రంగాలకు చెందిన విశిష్ఠ వ్యక్తులను సైతం కావలి పురజనులకు పరిచయం చేయడం జరిగింది. ఆయన పార్థివ దేహాన్ని పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు సందర్శించి ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**నెల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త - వైద్యం :** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు తొలి హింధూ రాజకీయ పార్టీని స్థాపించిన నేత డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతిని నగరంలోని స్టోన్ హైస్ పేట, 9వ వార్డులో ఘనంగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ 1951 వ సంవత్సరానికి మునుపు భారత దేశంలో బెంగాల్ విభజన తరువాత హిందువులపై జరిగిన దాడులకు స్పందిస్తూ నాడు శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించారన్నారు. 1952లో 3 స్థానాలతో మొదలుపెట్టిన భారతీయ జనసంఘ్ తదనంతరం భారతీయ జనతా పార్టీగా 1960లో వురుడుపోసుకుందన్నారు. వారు చూపిన బాటలో నాటి నుండి నేటి వరకు పార్టీ కార్యకర్తలు శ్యాంప్రసాద్ జి ఆశయాలను పాటిస్తూ భారత దేశ ప్రజలు భవిష్యత్తుకు స్వర్ణ బాటలు వేస్తూ వారి ఆశయ సాధనలో నడవాలన్నారు. అంతటి మహనీయుడు 71వ వర్ధంతికి నివాళులు అర్పించారు. బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పుడమి తల్లికి ఒక మొక్క భాగంగా స్టోన్ హౌస్ పేట మండలం 9వ వార్డు, సాయి బాబా, గుడివద్ద గల పార్కులో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి, బిజేపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. హర్ష వర్ధన్, బిజేపి రాష్ట్ర ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, బిజేపి ఓబిసి మార్చ్ రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జి కోసూరు సుధీర్, మండల నాయకులు సుబ్బారావు, హరి, సురేష్, సోషల్ మీడియా నెల్లూరు జిల్లా కన్వీనర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్దంతి



**జలదంకి,జూన్23,ప్రభాతవార్త :** జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్దంతిని ఆదివారం మండలకేంద్రమైన జలదంకిలో ఘనంగ జరుపుకున్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బిజెపి మండల కన్వీనర్ కంచర్ల శరత్‌కుమార్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగ బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డ మాట్లాడుతు భార తీయ జనసంఘ్‌పార్టీ స్థాపకుడు ముఖర్జీ ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయ వాదాన్ని ప్రఘాడంగ విశ్వసి చాడన్నారు. దేశంకోసం ఆయన త్యాగం మరువలేనిదన్నారు.జమ్మూ కాశ్మీర్ స్వయంప్రతిపత్తి రద్దు కోసం అవిశ్రాంతంగ పోరాడిన ఘనత శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీదని. సీనియర్ నాయకులు చల్లా హను మారెడ్డి, మండల జనరల్ సెక్రటరి ముడి కిషోర్‌రెడ్డి, కమతం బాలకోటయ్య తదితరు నాయకులు పాల్గొన్నారు.

## జలదంకిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**జలదంకి,జూన్23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జలదంకిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి ఆద్వర్యంలో ఆదివారం స్థానిక చిప్పలేరుకు దక్షిణ భాగాన వున్న స్మశానస్థలంలో పేరుకుపోయిన చెత్తా చెదారాలు,అలాగే పెద్దచెరువు సమీపాన పొలేరమ్మగుడి ప్రాంతంలో ముళ్ళపొదలను బెసిబితో తొలగించారు.ఈసందర్బంగ మాలకొండారెడ్డి మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాలతో పనులు చేపట్టినట్లు తెలిపారు.పంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.అలాగే గతంలో అభివృద్ధి పేరిట జరిగిన అవకతవకలపైన కూడ విచారణ చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు గోసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖర్జీ అడుగుజాడల్లో మోడీ



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం :** శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడుస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నాడని ప్రధాని నరేంద్ర మోడీని బిజేపి నాయకులు కొనియాడారు. ఆదివారం భారతీయ జనసంగ్ వ్యవస్థాపకులు బిజేపి స్ఫూర్తిదాత వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శివాజీ సెంటర్‌లో ఏడు అడుగుల పొగడ చెట్టును బిజేపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మోర్చాల సమన్వయకర్త పి. సురేంద్ర రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, శివాజీ, సెంటర్ మిత్రమండలి నాటారు. జన సంఘ అధ్యక్షులుగా జమ్మూ కాశ్మీర్ ఒకే దేశం ఒకే జెండా ఒకే ప్రధాని నినాదంతో కాశ్మీర్ పర్యటనలో ఆయన అనుమానాస్పద రీతిలో మరణించి దేశ సమగ్రత కోసం బలిదానం చేశారన్నారు. ఆయన ఆశయాల గుర్తుగానే భారత ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. ట్రంకు రోడ్డు ప్రాంతాల్లో ఇటీవల తుఫానుల కారణంగా చెట్లు పడిపోయిందని అదే ప్రాంతంలో చెట్లు నాటడం మరో వందేళ్ళు శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు గుర్తొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న బజారు మండల శాఖ అధ్యక్షులు రాజ్ పురోహిత్, యశ్వంత్ సింగ్, శివాజీ సెంటర్ మిత్ర మండలి సభ్యులు కెవి సుబ్రమణ్యం, బిఎస్ రంగరాజన్, పేటెటి భాస్కర రావు, బాలసుబ్రమణ్యం, మూర్తి, మధుసూధన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా బలిదాన్ దినోత్సవ వేడుకలు



**కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త :** కోవూరులోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ మొఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఐ. వెంకట రాఘవేంద్ర, మండల బీజేపీ అధ్యక్షుడు పి. వెంకటసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కె.మురళీ, నేతలు కె. పెంచల్‌రెడ్డి, పి. సురేష్, కె. లక్ష్మీనారాయణ, ఎం. శ్రీనివాసులురెడ్డి, వంశీ, బి. సురేష్, నాగేంధ్ర, తదితరులు ఉన్నారు.

## మంత్రిని అభినందించిన పెళ్లకూరు



**కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర సెర్ప్ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ఆదివారం కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను మంత్రితో చర్చించారు. అనంతరం ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యే జి. శంకర్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## సొసైటీ అధ్యక్ష పదవికి రామిరెడ్డి రాజీనామా



**కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్ష పదవికి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ పదవికి వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

## గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి దాతృత్వం



**ఉదయగిరి,జూన్23,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ అధినేత,వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.గండిపాలెం గ్రామంలో గల ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మేడిద రమేష్ కుమార్తె మేడిద నికిత ఉన్నత చదువుల కోరకు వారికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.మేడిద నికిత కుటుంబ పెద్ద అయిన మేడిద వెంకటయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువులో చురుకుగా ఉండే తమ మనవరాఉ 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించి స్కూల్ టాపర్‌గా నిలిచింది.తర్వాత చదువుల కోరకు తమ ఆర్థిక స్తోమత లేక,జిమ్ కేటఖ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరికి తమ పరిస్థితిని వివరించామని తెలిపారు.అడిగిన వెంటనే విద్యార్థిని చదువు నిమిత్తం తన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బి.వెంకటేశ్వర్లు ద్వారా ఈ మొత్తాన్ని మేడిద వెంకటయ్యకు,కిరణ్‌కు అందజేశారని తెలిపారు. గామంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అన్ని విధాలుగా నేనున్నానంటూ అండగా నిలిచే వైస్ ఎంపిటిసి గుంటుపల్లి మాలకొండయ్య చౌదరికి,మాజీ ఎంపిటిసి పాముల రమణయ్యకు,మేడిద నికిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన చెన్నకేశవస్వామి ఉత్సవాలు



**వరికుంటపాడు,జూన్23,ప్రభాతవార్త:** మండలంలోని గువ్వాడి గ్రామంలో గత మూడురోజులుగ జరుగు తున్న శీతారాముల,మరియు చెన్నకేశ వస్వామి ఉత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశా యి. శనివారంరాత్రి చెన్నకేశవస్వామి,కొణతాలకు ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించి గంగస్నానం చేయించి ప్రత్చేకలాంకరణలో విద్యావస్తు కిన్నెర సింహాద్రి ఆద్వర్యంలో అత్యంత వైభవోపేతంగ గ్రామోత్సవం నిర్వ హించారు.అనంత రం పోతురాజుస్వామికి బోణం సమర్పించి మధ్యాహ్నం చాపకూలబంతి ఏర్పాటు చేశారు.అనేక ప్రదేశాలలో స్థిరపడిన ప్రజలు బారీగ తరలివచ్చి విశేషపూజలు నిర్వహించారు.దీవెనబండార కార్యక్రమంతో ఉత్సవాలకు ముగింపు పలికారు.

## నేడు విద్యుత్‌కి అంతరాయం

**కలువాయి జూన్ 23 ప్రభాతవార్త :** ఆదూరుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి కలువాయి మండలం కుల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు లైన్లు వెంబడి చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం వలన నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నం 12 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏడి రవికుమార్ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంస్ద వారికి సహకరించి అత్యవసర సర్వీస్ వారు తగిన ప్రత్యామ్నయం ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.

## లోకేష్‌ను సన్మానించిన పోలంరెడ్డి



**కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖా మంత్రి నారా లోకేష్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కలిసి శాలువాతో సత్కరించడమే కాకుండా వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా వారు కోవూరు నియోజకవర్గంకు సంబంధించిన పలు విషయాలను ఆయనతో చర్చించారు.

## ఏకగ్రీవంగా సభ్యులు ఎంపిక



**నెల్లూరు అర్బన్,జూన్23,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యూనిట్ తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ వారి పిలుపుమేరకు ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది.సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రెసిడెంట్ కే.వి రమణయ్య,టైపిస్ట్,మండల ప్రజా పరిషత్ ,నెల్లూరు రూరల్,సెక్రటరీ యన్.సురేంద్రబాబు,టైపిస్ట్,జిల్లా ప్రజాపరిషత్,నెల్లూరు కోశాధికారి పి.ప్రమీల,టైపిస్ట్ జిల్లా ప్రజాపరిషత్,నెల్లూరు వైస్ ప్రెసిడెంట్ సి.రామకృష్ణ టైపిస్ట్,మండల ప్రజాపరిషత్ ఆత్మకూరు,కె.సునీల్ కుమార్ రెడ్డి,టైపిస్ట్ మండల ప్రజా పరిషత్,వెంకటచలం అడిషల్ సెక్రటరీ ఎస్.కరుణాకర్,టైపిస్ట్,మండల ప్రజా పరిషత్ రాపూరు,ఆర్‌పివి సత్యనాగసాయి,టైపిస్ట్,పిఆర్ఐ సబ్ డివిజన్,వెంకటగిరి ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఎస్.కార్తీక్,టైపిస్ట్,జిల్లా ప్రజా పరిషత్,నెల్లూరు లేడీ రెప్రజెటివ్ ఎస్.అరుణ,టైపిస్ట్,ఇరిగేషన్ సర్కిల్,నెల్లూరు.ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి శంకర్‌నాయక్,ఇతర రాష్ట్ర నాయకులు బి.సురేష్‌బాబు,ఎన్నికల అధికారిగా బ్రహ్మానందరెడ్డి హాజరైయ్యారు.ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న స్టెనోగ్రాఫర్స్ ,టైపిస్టులు అందరూ హాజరైయ్యారు.

## బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



**నెల్లూరు,జూన్23 ప్రభాతవార్త-విద్య :** అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాదితులకు ఆదివారం సహృదయసేవా సమితి, అయ్యప్పస్వామి భక్తుల బృందం ఆధ్వర్యంలో నిత్యావసరాలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కారుమంది వెంకటేశ్వర్లు, ఫణికుమార్‌లు మాట్లాడుతు బాదితులకు ఒకో క్క కుటుంబానికి నిత్యావసర సరుకులైన10కిలోల బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు, తదితర వాటిని వితరణ చేయటం జరిగిందన్నారు. నగరంలో ఇంతటి భారీ అగ్ని ప్రమాదం జరగటం విచారకరమన్నారు. ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కోరారు.అనంతరం సంఘటనా స్తలాన్ని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాము, శ్రీనివసాఉలు, వరప్రసాద్, సుబ్బారావు, రవి కిరణ్, మల్లికార్జున, హజరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్దంతి



**బిట్రగుంట,జూన్23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని బిజెపి కార్యాలయంలో బిజెపినేత శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్దంతి కార్యాక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్బంగ ముఖర్జీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఆయనకు ఘనంగ నివాళులర్పించారు.ఆర్ఎస్ఎస్,బిజెపిలో కీలకపాత్ర పోషించిన ముఖర్జీ సేవల్ని ఈసందర్బంగ గుర్తుచేసుకున్నారు.మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసయాదవ్ అద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బేతనీయపేటలో ముళ్ళపొదలు తొలగింపు



**బిట్రగుంట,జూన్23,ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని బేతనీయపేటలో ఆదివారం టిడిపినేత గోచిపాతల సంజయ్ పలు వీధుల్లోదట్టమైన ముళ్లపొదల్ని జెసిబి ద్వార తొలగించి శుభ్రంచేశారు.కావలి శాసనసభ్యుడు కావ్యా కృష్ణారెడ్డి గెలుపొందిన సందర్బంగ తమ సొంత నిధులతో ఈకార్యక్రమాన్ని చేపట్టారు.ఇంకా ఈకార్యక్రమంలో ఎండ్లూరి ఫిలోమెన్,జి రాజ,గోసాల శ్యామ్,జయానందం,గంగపట్ల సురేష్ వినోద్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి 10వేల రూపాయల ఆర్థిక సాయం



**కావలిరూరల్ జూన్ 23 ప్రభాతవార్త :** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌కు చెందిన క్యాన్సర్ బాధితుడు యన్ వెంకట శేషయ్య వైద్య ఖర్చుల నిమిత్తం సంయుక్త సేవా సంస్థ సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేసిన పదివేల రూపాయలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు యంవియన్ ప్రసాద్‌రావు, శ్యానం హరిలు ఆదివారం స్వయంగా బాధితుడి ఇంటికి వెళ్లి వెంకటశేషయ్య సతీమణి అంకమ్మకు నగదు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యంవియన్ ప్రసాద్‌రావు, శ్యానం హరిలు మాట్లాడారు. వెంకటశేషయ్య కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్యం వలన మూడులక్షల రూపాయలు అప్పుచేసి ఆపరేషన్ చేయించినా కూడా అతని ఆరోగ్యం నిలకడగా లేకపోవడం విచారకరమన్నారు. వెంకటశేషయ్య కుమార్తె శివనాగేశ్వరిని సంయుక్త సేవాసంస్థ ద్వారా రెండు సంవత్సరాల నుండి కావలి అంబిక మెడికల్ అధినేత యం.నితిన్‌కుమార్, నిఖిల దంపతుల సహకారంతో చదివిస్తూ వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, బియ్యం అందచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వెంకటశేషయ్య ఆరోగ్య పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని దాతలు మరికొందరు ముందుకు వచ్చి వీరికి సహాయం చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడి భార్య అంకమ్మ మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పదివేలు రూపాయలు అందచేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రామస్వామి సహకారంతో సంయుక్త సేవాసంస్థ ద్వారా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఇల్లు కూడా నిర్మించి ఇచ్చారని తెలియచేశారు. ప్రస్తుతం బాదల్లో ఉన్నామని దాతలు ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని ప్రాథేయపడ్డారు.

## మాలేపాటిని పరామర్శించిన కావలి నేతలు



**కావలిరూరల్ జూన్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు ఇటీవల అస్వస్థకు గురై చెన్నయ్ అపోలో వైద్యశాలలో చికిత్స పొంది తన స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు మరియు కావలి కమ్మవారి సేవాసంఘం అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి నాయుడు మరికొంతమంది టిడిపి నేతలు, కమ్మసేవాసంఘం సభ్యులు ఆయనను పరామర్శించి ఆయనను దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పడం జరిగింది.

## డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం



**కావలి జూన్ 23 ప్రభాతవార్త :** జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదా యకమని కావలి పట్టణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలియచేశారు. భారతీయ జనతాపార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన ఆదివారం జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం బలిదాన్ దివస్ సందర్భంగా కావలి పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం బిజెపి రాష్ట్ర సహకోశాధికారి కందుకూరు వెంకటసత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. 1901 జులై 6న జన్మించిన శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని తెలియచేశారు. ఆయన 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ, హిందు జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారని తెలియచేశారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధానమంత్రి, ఒకే జాతీయజెండా ఉండాలని ఆకాంక్షించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ శ్యామ్‌ముఖర్జీ అని అన్నారు. ఆర్టికల్ 370 రద్దుకోసం పోరాటం చేశారన్నారు. భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగమని తన ఉద్యమాల ద్వారా ప్రజలకు తెలుపుతూ జనసంఘ్ పార్టీ తరఫున ఎంపిగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గెలిచారన్నారు. ఆర్టికల్ 370ని తొలగించి ఐక్య దేశంగా చూడాలనే కలను సాకారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేశారని తెలియచేశారు. బిజెపి కావలి అసెంబ్లి కన్వీనర్ సివిసి సత్యం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్‌కుమార్, మట్ట మల్లికార్జున, తాళ్లూరు కొండలరావు, దేవాండ్ల రాకేష్, రాజేష్, ఇన్నమూరు సుబ్రహ్మణ్యం, సుధాకర్, రాజేష్, మోహనక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని చుండి మోడల్‌స్కూలు హాస్టల్

### పశ్చిమప్రాంతానికి ఓ వరం చుండి మోడల్‌స్కూలు




వలేటివారిపాలెం జూన్ 23, ప్రభాతవార్త వలేటివారిపాలెం మండలంలోని చుండి మోడల్‌స్కూలు అనుభందంగా బాలికల హాస్టల్ మంజూరు చేశారు. లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించారు. అయితే ప్రారంభించడం మానేశారు. దీంతో విద్యార్థినిలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రారంభించాల్సిందిగా ప్రజలు అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. మండల పశ్చిమప్రాంతానికి చుండి మోడల్‌స్కూలు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంది. అటవీ ప్రాంతంలో హైస్కూలు స్థాయి విద్యలేక ప్రజలు గతంలో చాలా ఇబ్బందిపడేవారు. ఎలిమెంటరీ స్థాయితో సరిపెట్టుకునేవారు. ఈ నేపద్యంలో 2013లో ప్రభుత్వం మండలానికొక మోడల్ స్కూలు మంజూరు చేసింది. దీంతో అప్పటి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆనాటి పరిస్థితుల దృష్ట్యా ఈ స్కూలును చుండికి కేటాయించారు. నిర్మాణాలకు సైతం దాదాపు రూ.1కోటిలు శాంక్షన్ చేశారు. ఇందుకోసం కందుకూరు రోడ్డులో5ఎకరాల స్థలంను కేటాయించారు. భవన నిర్మాణాలు ఆలస్యం అవుతుండడంతో అప్పటి ప్రిన్సిల్ ఉషశ్రీ మాలకొండ సత్రాలలో నిర్వహిస్తూ వచ్చారు. భవనాల నిర్మాణాల అనంతరం 2016లో చుండిలోనే విద్యాబోధన ప్రారంభించారు. 6వతరగతినుంచి ఇంటర్ వరకు ఇంగ్లీషుమీడియంలో విద్యాబోధనచేస్తున్నారు. దీంతో చుండి, పోలినేనిచెరువు, మాలకొండ, అంకభూపాలపురం, కాకర్లపాలెం, గరుగుపాలెం, అమ్మపాలెం, బంగారక్కపాలెం, వలేటివారిపాలెం, లింగపాలెం తదతర ప్రాంతాలకు చెందిన అనేక మంది విద్యార్థులకు ఈపాఠశాలలో చేరి విద్యాబోధన కొనసాగిస్తు న్నారు. మండలంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి సైతం విద్యార్థులు ఇక్కడకు వస్తున్నారు. ప్రస్తుతం సుమారు 500మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు మంచి భవనవసతి, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన చేస్తున్నారు. దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. మండల, జిల్లా స్థాయి అవార్డులు సైతం ఈ పాఠశాల సొంతం చేసుకుంటుంది.

**ప్రారంభానికి నోచుకోని హాస్టల్ ....** ఈ పాఠశాలకు అనుబందంగా బాలికల హాస్టల్ మంజూరు చేశారు. నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి. అయితే ప్రారంభించలేదు. దీంతో ఈ స్కూలులో చదువుకునే బాలికలు ఇబ్బంది పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు రాకపోకలకు రవాణాసౌకర్యం సకాలంలో లేక సతమతమవుతున్నారు. వెంటనే ప్రారంభించాల్సిందిగా విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ హాస్టల్ లేకపోవడంతో బాలికలు ఇబ్బందులు పడుతున్న మాటవాస్తవమేనన్నారు. త్వరలో ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



## ఫీజుల దోపిడి జరుగుతుంటే సోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు



**ఆత్మకూరు, జూన్23, ప్రభాతవార్త :** ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు దోపిడీ చేస్తూ తమ పాఠశాలల్లో , కళాశాలల్లో ను , షాపింగ్ మాల్స్ లా చేసి పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతూ తల్లిదండ్రుల దగ్గర దోపిడీ చేస్తున్న ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకొనకుండా విద్యాశాఖాధికారులు సోద్యం చేస్తున్నారని ఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని అశోక్‌రెడ్డి హెచ్చరించారు.

## పైపులైను పరిశీలించిన ఎంపిడిఒ



**సీతారామపురం జూన్ 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురంలోని బెస్తకాలనీ, తోటకాలనీ, చాకలికాలనీ, పడమటి వీధి, రాజుగారి వీధులలో నీటి సరఫరా కొరకు ఎంపిడిఒ మస్తాన్‌వలి, విజపిఆర్‌డి భార్గవి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతు డైరక్టర్ కంపెనీ స్కీమ్ పైపులను నీటి సరఫరా కొరకు ఏర్పాటు చేసిన పైపులను పరిశీలించారు. పైపు లీకేజి ద్వారా వృదా అవుతున్న నీటిని మరమ్మత్తులు చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. అంతే కాకుండా వర్షాకాలం కావడంతో గ్రామ ప్రజలు నీటి వేడి చేసి వడగట్టి తాగాలని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకొని మురుగు నీరు వీదులలో గుండా రాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## పేద విద్యార్థులకు, వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ




**అనంతసాగరం, జూన్23, ప్రభాతవార్త :** మండలంలోని పాతాళపల్లి లో ఆగ్నేష్ మల్లీపర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆఫ్ ఆగ్నేష్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో సొసైటీ అధ్యక్షుడు, నెల్లూరుజిల్లా హ్యూమన్ రైట్స్ అండ్ అఫెన్స్ కంట్రోల్ కమిటీ అధ్యక్షుడు కానగల వెంకటరమణయ్య ఆదివారం 20మంది తల్లి, తండ్రి లేని నిరుపేద విద్యార్థులకు, 20మంది పేద వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అలెగ్జాండర్ ఫెర్బర్స్ జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు, వృద్ధులకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశామన్నారు. తమ సంస్థ ద్వారా పది సంవత్సరాలుగా అనంతసాగరం, కలువాయి మండలాల్లో ఉండే నిరుపేద విద్యార్థులకు ఆర్థికసహాయం చేస్తూ వారి చదువుకు సహకరిస్తున్నా మన్నారు. కష్టపడి బాగా చదవుకోవాలని , బాగా చదివే విద్యార్థులకు తమ సంస్థ అన్ని విధాలుగా సహకరింస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకటరమణారెడ్డి, సంస్థ కోశాధికారి కానగల పెంచలమ్మ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## భనవ నిర్మాణ కార్మికుల సమస్యలపై జూన్24న కందుకూరు లేబర్ ఆఫీస్ వద్దకు రాయభారం



**గుడ్లూరు, జూన్ 23, ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మిక సంఘం సమస్యలపై కందుకూరు ఏసీఎల్ ఆఫీస్‌లో వద్దకు రాయభారం వెళ్లాలని ఆదివారం నాడు గుడ్లూరులో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి సంఘం మండల అధ్యక్షులు కందుల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టే వెంకయ్య, సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఉన్నప్పటికీ అది ఏ మాత్రం కార్మికులకు ఉపయోగపటడం లేదని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు అన్నారు. బోర్డు దగ్గర రూ.2వేలు కోట్లు ఉన్నప్పటికి అవి పక్క మార్గం పట్టినందున కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో పెండింగ్ కేసులు పరిష్కారం చేయట్లేదని అధికారులు నిర్లక్ష్యం ఇచ్చారని అన్నారు. గుడ్లూరు మండలంలోని కార్మికులకు, నూతనంగా దరఖాస్తు చేసిన వారందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ కేసులు వెంటనే పరిష్కారం చేయాలని పాత కార్డులు, రెన్యువల్ చేయాలని, పని ప్రదేశంలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వికలాంగులైన వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, పెన్షన్లు పంపిణీ చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమస్యలపై చర్చించడానికి జూన్ 24వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు కందుకూరు లేబర్ ఆఫీస్ వద్దకు రాయభారం వెళ్లాలని సమావేశం తీర్మానించింది. మండలంలోని కార్మికులందరూ కందుకూరు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టే వెంకయ్య, సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కందుల బ్రహ్మయ్య, కమిటీ నాయకులు నందిపాటి వెంకయ్య, గుండె మడుగుల శ్రీను, పొట్లూరి నాగేశ్వరరావు, కొండాబత్తిన చిన్న మాల్యాద్రి, కే.మాధవ, పల్లపు మాల్యాద్రి, కే.బ్రహ్మయ్య, మొగిలిశెట్టి రాజా, గద్దె జాషువా, మద్దులూరి నాగరాజు, కందుల సుబ్బయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి గెలుపుతో రాజా యాదవ్ తిరుమల పాదయాత్ర

### పలువురు టిడిపి నాయకులు సంఘీబావం



**వెంకటాచలం జూన్ 23 ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసన సభ్యులుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం సాదించాలని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తిరుమల వెంకటేశ్వర స్వామి ఏడుకున్నాడు. దీంతో సర్వేపల్లిలో సోమిరెడ్డి విజయం సాదించడంతో మొక్క తీర్చుకోనేందుకు రాజా యాదవ్ తన కార్యకర్తలతో కలిసి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. ప్రతి గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు రాజా యాదవ్‌కు సంఘీబావం తెలిపారు. ఆదివారం వెంకటాచలం మండలంలోని టిడిపి ఉపాద్యాక్షులు మావిళ్ల శ్రీనివాసులు నాయడు, మట్టెం కమలాకర్, అశోక్, నరేష్, రాజేష్, అన్ని గ్రామాలు నుంచి అదిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు సంఘీబావం తెలిపారు. చెన్నూరు, బాలయపల్లి మీదగా పాదయాత్ర తిరుమలకు చేరుకోనున్నారు.

## టైలర్స్ అభ్యున్నతికి చాన్‌బాషా చేసిన కృషి స్ఫూర్తిదాయకం



**నెల్లూరు, జూన్22 ప్రభాతవార్త-విద్య :** జిల్లాలోని టైలర్స్ అభ్యున్నతికి తమ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు టూ ఫ్రిట్ టైలర్స్ అధినేత చాన్‌బాషా చేసిన సేవలు స్ఫూర్తి_దాయకమని, అటువంటి మహనీయుడు నేడు మన మధ్య లేకోవటం శోచనీయమని జిల్లా టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష్య, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు, సయ్యద్ మదార్ లు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక సండేమార్కెట్ వ్యాపారస్థుల కార్యాలయంలో చాన్‌భాషా సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా చాన్‌బాషా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాల్లో ట్రూఫిట్ టైలర్ స్ అధినేతగా చాన్‌బాషా ఎంతో ప్రాచుర్యం పొందారన్నారు. జిల్లాలోని ప్రముఖ రాజకీయ నాయకులైన పొంగూరు నారాయణ, ఆనం వివేకానందరెడ్డి కుటుంబం, రామనారాయణరెడ్డి కుటుంబం, లతోపాటూ జిల్లాలోని అందరూ ఉన్నతాధికారులకు ఆయననే వస్త్రాలను కుట్టేవారని పేర్కొన్నారు. అలాగే అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా ఉన్న సమయంలో కూడా నగరంలో టైలరింగ్ కాలనీ ఏర్పాటు సమయంలో, వైకాపా ప్రభుత్వ హయాంలో టైలర్ స్ కు రూ.10వేల ఆర్థిక సాయం అందించేదుకు సైతం ఆయన కృషిచేశారన్నారు. మానవీయ విలువలతో కూడిన ఆన జిల్లాలోనీ అందరూ టైలర్స్, వర్కర్స్ అభ్యునతికి తోడ్పాడు నందించటం జరిగిందన్నారు. అసోసియేషన్‌లోఆయన లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబ సభ్యులకు అందరం తోడుగా ఉంటామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బాబు, జిల్లా సహాయ కార్యదర్శి శీనయ్య, ఎస్‌కె.గులారం ఖాదర్‌భాషా, నగర కార్యదర్శి పసుపులేటి యానాదయ్య, నాయకులు షేక్.ఖాదర్‌బాషా, షేక్.గులామ్ ఖాదర్‌బాషా, ఆది శేషయ్య, శ్రీనివాసులు, మురళీ, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుచరితకు కొవ్వొత్తులతో నివాళి, భారీ ర్యాలీ



**నెల్లూరు టౌన్, జూన్ 23, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం సాయంత్రం చీరాల మండలం ఈపురుపాలెంలో అఘాయిత్యానికి గురైన దేవాంగ చిన్నారి పముజుల సుచరితకు జిల్లా దేవాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నెం సతీష్ మాట్లాడుతూ సంఘటన జరిగిన 48గంటల్లోపే నిందితులను పట్టుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య మాట్లాడుతూ కిరాతకులు ఎంత మంది అయితే ఈ చర్యలో పాల్గొన్నారో వారందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరొకరు ఆడ పిల్లల వైపు కన్నెత్తి చూసేందుకు కూడా భయపడే విధంగా శిక్షించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్యదర్శి సజ్జా నవోదయ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం సరైన ప్రణాళికతో ముందుకెళ్లి ఆడవారికి భద్రత కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవాంగ సోదరులు, మహిళలు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి సుచరితకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌వి సురేష్, కోశాధికారి కొండా మాధవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మధిర వెంకట సుబ్బయ్య, సహాయ కార్యదర్శి జక్కల సురేష్, బైన వీరాస్వామి, మదన ఉదయ్‌భాస్కర్, పముజుల నాగేశ్వరరావు, సత్యనారాయణ, పడవల శ్రీనివాస్, పముజుల గోపాలయ్య, పముజుల హరి, పముజుల సురేష్, గౌరబత్తిన శ్రీనివాసులు, పులి సురేష్, పడవల సురేష్, కన్నా రవీంద్ర, సజ్జ నాగార్జున, కార్యదర్శి నాప ప్రశాంతి, సీతా జయంతి, మధిర ప్రసన్న, ఆసం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు అభివృద్ధికి అన్ని విదాల కృషిచేస్తా



వలేటివారిపాలెం(కందుకూరు) జూన్ 23, ప్రభాతవార్త :బ్రాహ్మణులకు అన్నివిదాల అండగా ఉంటానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు అభివృద్ధికి, శాంతిభద్రతల పర్యవేక్షణకు తానున్నానని ఆయన భరోసా ఇచ్చారు. కందుకూరు బ్రాహ్మణ బంధువుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఉజ్వల భవిష్యత్ కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. వేదపండితులు వేదమంత్రా లు, మంగళవాయిద్యాల మధ్య ఆశీర్వదించారు. బ్రాహ్మణుల దీవెనలు బ్రహ్మదీవెనలని ఉద్ఘాటించారు. జనార్ధనస్వామి కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంనకు రిటైరడ్ పంచాయతీరాజ్ డీఈ మాచిరాజుమరళీ అధ్యక్షత వహించారు. పట్టణంతోపాటు పరిసరప్రాంతాలలోని పలువురు బ్రాహ్మణోత్తములు ఈ కార్యక్రమంలో పాల్గొని నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఇటీవల ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నేపద్యంలో ఆయనకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి ఎమ్మెల్యే దంపతులను మంగళవాయిద్యాలు, బాణాసంచాల మధ్య జనార్ధనస్వామి కళ్యాణమండపం వరకు స్వాగతించారు. తదుపరి జనార్ధనస్వామి ఆలయ అధికారి వై.బి.చౌదరి ఎమ్మెల్యే దంపతులను ఘనంగా స్వాగతించారు. ఆలయ సాంప్రదాయాలతో స్వామివారికి ఎమ్మెల్యేచే పూజాకార్యక్రమాలు నిర్వహింపచేశారు. అనంతరం నలదలపూరు ఉపాధ్యాయుడు చలంచర్ల రమణమూర్తి సభాధ్యక్షులు మరళీతోపాటు సన్మానగ్రహీతలను వేదికపైకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో తనకున్న పరిచయంను సభకు వివరించారు. ఎమ్మెలేగా ఎన్నికైందుకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధహోదాల్లో ఉన్న బ్రాహ్మణ సంఘనేతలు ప్రసంగించారు. రిటైరడ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగేశ్వరరావు విజయాన్ని 100మార్కులతో పోల్చిచెప్పారు. టీడీపీ ఇన్‌చార్జితో 25మార్కులు, ఎమ్మెల్యే టికెట్‌తో మరో 25మార్కులు, ఎమ్మెల్యేగా గెలుపుతో ఇంకో 25మార్కులు వెరసి 75మార్కులు ఇప్పటికే సాధించారని విశ్లేషించారు. మిగిలిన 25మార్కులు రానున్నకాలంలో తన సుపరిపాలనతో సాధించబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ ఐవి నాగారాజు మాట్లాడుతూ రాజకీయవారసత్వం లేకపోయినప్పటికిని, మునుపెన్నడూ, ఎవరూ సాధించలేని విజయాన్ని పట్టువదలని విక్రమార్కుడిలా చిరుమందహాసంతో చేజిక్కించుకున్నట్లు ప్రశంసించారు. ఇందుకు తన శిష్యుడు ఇంటూరి అభినందనీయులన్నారు. మాజీ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసులు నాగేశ్వరరావును అభినందించారు. జనార్ధనస్వామి ఆలయమాజీ చైర్మన్ పెట్లూరి సుబ్బారావు, మాలకొండ ఆలయ పూజారులు గౌరీ, నరసింహం, రఘురామారావు, శివాజి, సుబ్రహ్మణ్యం, సాయిబాబా టెంపుల్ చైర్మన్ శ్రీరామమూర్తి, నందనవనం రామసుబ్బారావు, రాధాకృష్ణమూర్తి టీడీపీనేత రాధాకృష్ణమూర్తి, నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు కె.కుసుమ కుమారి, రిటైర్డ్ ప్రిన్సిపల్ మాధవరావు, మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ పవని నాగేంద్రప్రసాద్, బొట్లగూడూరు శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు. చివరగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ కందుకూరును అన్ని విదాలా అభివృద్ధిచేస్తానన్నారు. శాంతిభద్రతలు పరిరక్షిస్తానని భరోసా ఇచ్చారు.

## నేడు తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**ఉలవపాడు, జూన్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయంలో నేడు(సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఏవీపీ చంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి కార్యక్రమం ప్రారంభమ వుతుందన్నారు. అన్ని రకాల సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని, వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

## గరుడవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహుడు



కలువాయి జూన్ 23 ప్రభాతవార్త మండలంలోని రాజుపాళెం సమీపంలో ఉండే పరమానందస్వామి ఆశ్రమంలో వెలిసియున్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం గరుడవా హనంపైన స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా హోమం,పూజా కార్యక్రమాలను విశేష పూజలు వేదపండితులు నిర్వహించారు.అనంతరం పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించగా భక్తులు పా ల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్య క్రమానికి ఉభయ కర్తలుగా గుత్తికొండ సుబ్బారెడ్డి, స్వాతి,కాటంరెడ్డి శశిదర్‌రెడ్డి,సౌమ్య దం పతులు వారి కుటుంబసభ్యులు వ్యహోరించారు.




## ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూర్‌బాష దూదేకుల సంఘం సభ్యులు



**కావలిరూరల్ జూన్ 23 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ శాసనసభ్యులుగా దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి 30వేలు పై చిలుకు అఖండ మెజార్టి సాధించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కావలి పట్టణ నూర్ బాష దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూల బొకే అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూర్ బాష దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం మీడియా ప్రతినిధి షేక్ షానవాజ్, గౌరవ సభ్యులు షేక్ గౌస్‌బాష, ఆర్గనైజింగ్ సెక్రటరి చాన్‌బాష, జనరల్ సెక్రటరి బాష, ఉద్యోగస్తుల ప్రెసిడెంట్ షేక్ బాదుల్ల, యువజన ప్రెసిడెంట్ షేక్ రఫి, సెక్రటరి మస్తాన్, మహిళ సెక్రటరి నన్నెమ్మ, మహిళ ఉపాధ్యక్షురాలు మున్ని, సభ్యులు రసూల్, కరిముల్లా, జిలాని బాష, సిద్ధయ్య, మహబూబ్‌బాష షఫి, మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యస్‌బిఐ ఉద్యోగులు సేవాకార్యక్రమాలలో ముందుంటారు




**కావలిరూరల్ జూన్ 23 ప్రభాతవార్త** కావలి యస్‌బిఐ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలలో ముందుంటారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ యన్ శ్రీనివాసరావు తెలియచేశారు. దివంగత యస్‌బిఐ స్టాఫ్ యూనియన్ నాయకుడు తారకానాథ్ వర్థంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న యస్‌బిఐ ట్రంకురోడ్డు బ్రాంచ్ నందు భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సిబ్బందితో పాటు వినియోగదారులు 104 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడారు. యస్‌బిఐ ఉద్యోగుల సేవానిరతిని ప్రశంసించడం జరిగింది. రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని ట్రంకురోడ్డు బ్రాంచ్ మేనేజర్ గొర్ల శివకుమార్ ప్రారంభించగా స్టాఫ్ యూనియన్ అమరావతి, సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ వి.వి ప్రసాద్, రీజనల్ కార్యదర్శి సనత్ కుమార్, మైన్ బ్రాంచ్ కార్యదర్శి కె.శ్రీనివాసులురడ్డి, ట్రంకురోడ్డు బ్రాంచ్ కార్యదర్శి కె.భువనేశ్వరి, టౌన్ బ్రాంచ్ కార్యదర్శి జ్యోష్న, టౌన్ బ్రాంచ్ మేనేజర్ నరేంద్ర, ఇతర బ్యాంక్ అధికారులు మహేష్, శేఖర్‌బాబు, స్టాఫ్ యూనియన్ సభ్యులు సుమన, కళ్యాణి, శ్రీనివాసులు, టి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ రమ్మలను ఘనంగా సత్కరించడం జరిగింది. రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందించడం జరిగింది. రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి, రక్తకేంద్రం సిబ్బంది ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.

## హోమ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి జూన్ 23 ప్రభాతవార్త** రాష్ట్ర హోమ్‌మంత్రి వంగలపూడి అనిత ఆదివారం తిరుమల నుండి విజయవాడకు వెళుతూ విశ్రాంతి కోసం కావలిలోని పోలీసు అతిథి గృహానికి విచ్చేసిన విషయాన్ని తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ఆమెకు పూల బొకేను అందచేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో కావలిలో విచ్చలవిడిగా జరిగిన గంజాయి అమ్మకాల గురించి ప్రస్తుత పరిస్థితుల గురించి ఆమెకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వివరించడం జరిగింది. మంత్రిగా తన సంపూర్ణ సహకారం కావలి నియోజకవర్గానికి అందచేస్తానని హోమ్‌మంత్రి వంగలపూడి అనిత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్, టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నెల్లూరు,జూన్23 ప్రభాతవార్త-విద్య** విఆర్ కళాశాలలో 1978-81 సవంవత్సరాల్లో బిఎస్సీ పూర్తిచేసిన కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నగరంలోని స్థానిక మినర్వాగ్రాండ్ హోటల్‌లో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ వృత్తుల్లో స్థిరపడిన పూర్వ మిత్రులు అందరూ కలుసుకుని వారి మధుర జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1875లో అలనాటి మెట్టమెదటి బిఏ పట్టబద్రుడైన సుంకు నారాయణశెట్టి ఆధ్వర్యంలో బారకాసు సెంటర్‌లో ఓ అద్దె ఇంట్లో 152మంది విద్యార్థులతో విద్యాసంస్థ ప్రారంభమైందని తెలిపారు. 1924లో డిగ్రీ కళాశాలగా అవతరించిందని ఎంతో కీర్తి కలిగిన విఆర్ కళాశాల, విఆర్ హైస్కూల్స్ నేడు సిధిలావస్థకు చేరుకోవటం విచారకరమన్నారు. వెంటనే నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకుని కళాశాలను, హైస్కూల్‌ను ప్రారంభించాలని కోరారు. కళాశాల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని వారు స్పష్టంచేశారు. అనంతరం నాటి అధ్యాపకులు నరసారెడ్డి, బుజ్జమ్మ, నీరద, భవానీశంకరం, బిసీ కృష్ణారెడ్డిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వివాహాలు మరికొందరికి మార్గదర్శకం కావాలి



**నెల్లూరు టౌన్, జూన్ 23, ప్రభాతవార్త :** ఆదర్శ వివాహాలు మరికొందరికి ఆదర్శంగాను, మార్గదర్శకంగాను కావాలని జనహిత వాత్సల్య ఆశ్రమ నిర్వాహకులు, పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. నెల్లూరు నగరం కొండయ్యపాలెం సమీపంలోని వసంతోపు సెంటర్, జనహిత వాత్సల్య అనాధ పిల్లల ఆశ్రమం నందు చిద్రూప లక్ష్మి- సుమన్‌ల ఆదర్శ వివాహానికి ముందుగా నిశ్చితార్థ కార్యక్రమం ఘనంగా జరిగింది. వాత్సల్య ఆశ్రమం నిర్వాహకులు, దాతలు మానవ సేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు, సభ్యులు వాత్సల్య సిబ్బంది, అధ్యాపకులు, వరుని బంధువులు, పెద్దలు సమక్షంలో ఈ నిశ్చితార్థ కార్యక్రమం నిర్వహించారు. ఆగష్టు9వ తేదీ తెల్లవారుజామున 3.30గంటలకు జనహిత వాత్సల్య ఆశ్రమం నెల్లూరు నందు వివాహ కార్యక్రమం జరపాలని నిర్ణయించారు. తల్లి, తండ్రి లేని చిద్రూప లక్ష్మి వాత్సల్య ఆశ్రమం నందు పెరిగి విద్యను అభ్యసించి ల్యాబ్ టెక్నీషియన్‌గా జయ భారత్ హాస్పిటల్ నందు ఉద్యోగం చేస్తున్నారు. నాయుడుపేటకు చెందిన సుమన్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌లో సేవలందిస్తూ చాలా గొప్ప హృదయంతో చిద్రూప లక్ష్మిని వివాహం చేసుకొనేందుకు ముందుకు రావడం అభినందనీయమని, కట్నకానుకల కోసం వెంపర్లాడే ఈ రోజుల్లో, ఇల్లు వాకిలి ప్రభుత్వ ఉద్యోగం అన్ని పరిస్థితులు మంచిగా ఉండి ఆశ్రమంలో పెరిగిన చిద్రూప లక్ష్మిని వివాహం చేసుకుంటున్న వరుడు సుమన్‌ను పలువురు పెద్దలు అభినందించారు. తల్లితండ్రి లేని బిడ్డను ఎలాంటి కొరత రాకుండా గొప్పగా తీర్చిదిద్ది కంటికి రెప్పలా కాపాడి మంచి ఇద్యను అందించి ల్యాబ్ టెక్నీషియన్ జాబ్ చేసుకునే విధంగా తీర్చిదిద్దడంతో పాటు పెళ్లి పెద్దలుగా వ్యవహారించి సంబంధిత వరుడు సుమన్ కుటుంబ పరిస్థితులు అన్ని తెలుసుకొని ఘనంగా వివాహం చేసుకున్న వాత్సల్య మేనేజ్‌మెంట్‌కి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావుకి ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి అనాధ బిడ్డలను చేసుకునే ఆదర్శ వివాహాలు పలువురికి ఆదర్శంగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనేక మంది దాతలు, సతీసమేతంగా విచ్చేసిన రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జీవీ పుల్లారెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ వాసుకి, డిప్యూటీ ఎస్ఓ శ్రీనివాసులు, సేవా టీం నిర్వాహకులు అరవ పరిమళ, బి.పరిమళ, కల్పం శ్రీనివాసులు, వాత్సల్య ఆడిటర్ దుర్గా ప్రసాద్‌రావు, సిబ్బంది, మల్లిఖార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా



**సైదాపురం, జూన్ 23, ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మూడో సారి వెంకటగిరి నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా ఆదివారం సైదాపురం మండలానికి వచ్చిన నేపథ్యంలో మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని దర్శించుకుని అక్కడిన ఉంచి కలిచేడు గ్రామం వరకు పార్టీ నాయకులతో, కార్యకర్తలతో పాల్గొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలిచేడు గ్రామంలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తనను వెంకటగిరి నియోజకవర్గం నుంచి మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు అని, ఈ గెలుపు మీదేనని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ అహర్నిశలు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. సైదాపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, కలిచేడు గ్రామ సీనియర్ నాయకులు విజయశంకర్‌నాయుడు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు, ప్రముఖ కాంట్రాక్టర్ మేడికొండ పద్మమోహన్‌నాయుడు, తిరుపతి రైతు పార్లమెంటు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, సీనియర్ నాయకులు రమణయ్యనాయుడు, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, డక్కిలి, కలువాయి, వెంకటగిరి, వెంకటగిరి రూరల్, రాపూరు మండల అధ్యక్షులు కోటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, రామదాసు గంగాధరం, చంద్రమౌళిరెడ్డి, దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, తిరుపతిపార్లమెంటు ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, దయాకర్‌రెడ్డి, వరిగొండ సురేంద్ర, సుబ్రహ్మణ్యంనాయుడు, కేపీ రాజు, దశయ్యనాయుడు, పార్థసారథినాయుడు, విజిల్ నాయుడు, కరణం శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులునాయుడు, జనసేన నాయకులు దేవర పవన్ కళ్యాణ్, ప్రసన్న, బాలమునేంద్ర, రాజశేఖర్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వెంగమాంబ సేవలో కాకర్ల కార్యాయల ప్రతినిధులు



**ఉదయగిరి(దుత్తలూరు),జూన్23,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు సేవలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల వెంకట్ రుక్మిణి దంపతులు ఎమ్మెల్యే కార్యాలయ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య పద్మజ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నర్రవాడ వెంగమాంబ బ్రహోత్సవాలు 23వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమై 27వ తేదీతో ముగుస్తున్నాయి.బ్రహోత్సవాల సందర్భంగా వెంగమాంబను దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆమె కృపకు పాత్రులు అయ్యారు.ముందుగా వ్యవస్థాపక ధర్మకర్తమండల సభ్యులు పచ్చవ కరుణాకర్ దంపతులతో కొద్దిసేపు బ్రహోత్సవాల గురించి ముచ్చటించారు.వారి వెంట మాజీ ఎంపీపీ కుర్తి రవీంద్రబాబు,మాజీ జడ్పీటీసీ సభ్యులు చీదర్ల మల్లికార్జున,ఎస్.నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ గురవయ్య నాయుడుతదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిచాలన్నదే లక్ష్యం

## ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ బిందు మీనన్





**సంగం జూన్ 23 ప్రభాతవార్త** 2013లో బిందు మీనన్‌పౌండేషన్ ప్రారంభించడం జరిగిందని, 2015 నుండి న్యూరాలజిస్ట్ వీల్స్ అనే కార్యక్రమం ద్వారా రూరల్ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ బిందు మీనన్ తెలిపారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో జగన్నాథం ఏడుకొండలు నేతృత్వంలో బిందు మీనన్ పౌండేషన్ వారు నిర్వహించిన వైద్యశిబిరంలో ఆమె ప్రజలకు పలువ్యాధుల గురించి అవగాహన కల్పించారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పక్షవాతం లక్షణాలు కనబడిన 4 గంటల లోపు ఆవ్యాధికి సంబంధించిన స్పెషలిస్టు దగ్గరకు తీసుకొని వెళ్లాలని సూచించారు.మూర్ఛవ్యాధి గురించి కూడా అశ్రద్ధ తీసుకోకుండా దానికి సంబందించిన వైద్యనిపుణులను కలిసి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ప్రజలు మద్యం, పొగాకు, గుట్కాలు లాంటివి తీసుకోరాదని సూచించారు.దీని వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయని ఆమె ప్రజలకు సూచించారు. స్థానికంగా ప్రజలకు వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని కి పూర్తి సహకారం అందించిన ఏడుకొండలకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగన్నాథం ఏడుకొండలు మాట్లాడుతు ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ బిందు మీనన్ అన్నారెడ్డిపాళెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్తుల తరపున డాక్టర్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పగడాల సుబారావు,బిందు మీనన్ పౌండేషన్ సిబ్బంది డాక్టర్ షమితా, కెవిఎస్ సాహిత్యా, ఎం.బాలాజి, ఎస్‌కె.ఇమ్రాన్, కె.సుమన్, పి .మొహుద్దీన్, పి.సతీష్, ఎం.మురళీ ,బన్‌సర్,జ్యోగేశ్వరరావు, శ్రీనివాసులు,పి.షఫీ, సాయి పృద్వీతదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిందుమీనన్ ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మా నించారు.అలాగే జగన్నాథం ఏడుకొండలను కూ డా శాలువాలు కప్పి సన్మానించారు. అనం తరం ఆత్మా రామస్వామి వారి దేవస్థానంలో ,శివాల యంలో ఆమె ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.